




# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 10-10-2025 పేజీలు : 7

## నగర సమగ్ర అభివృద్ధికి సీఎం రేవంత్ సంపూర్ణ సహకారం

- నగర మేయర్ గుండు సుధారాణి
- న్యూఢిల్లీలో ఇక్లి సౌత్ ఏసియా, ఎన్ఐయుఏ సంయుక్త ఆధ్వర్యంలో అరైస్ సిటీస్ కార్యక్రమం
- నగరం తరపున ప్రాతినిధ్యం వహించిన మేయర్

**వరంగల్ సిటీ, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. దేశ రాజధాని న్యూ డిల్లీలో ఇక్లి సౌత్ ఏసియా, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఎన్ఐయుఏ) సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు (అక్టోబర్ 8,9) ఏర్పాటు చేసిన ఆరైస్ సిటీస్ కార్యక్రమంలో మేయర్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ పాల్గొన్నారు. ఇక్లీ సౌత్ ఏసియా సంస్థ 20 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో శుభాకాంక్షలు తెలుపుతూ వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది డెలిగేట్స్ (ప్రతినిధులను) ఒక ప్లాట్ ఫాం మీదకు తీసుకు వచ్చి ఒకరి విధానాలను (వ్యూస్) మరొకరు పంచుకునేలా ఏర్పాటు చేసినందుకు ఆ సంస్థ కు అభినందించారు.

మిగతా 4లో...



ఆర్టిఐ దరఖాస్తులను వేగవంతంగా

## పరిష్కరించినందుకు జిల్లాకి దక్కిన అవార్డు

- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ శర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్

3



# ప్రతీ ఏడాది.. ఆలస్యమే..

- టెండర్లు పిలిచినా పంపిణీకి నోచుకోని చేప పిల్లలు
- ఎదురు చూస్తున్న మత్స్యకారులు

**వరంగల్, అక్టోబరు 9:** మత్స్యకారుల ఉపాధికి దోహదపడుతున్న చేపపిల్ల పంపిణీ పథకం ముందుకు సాగడం లేదు. ప్ర భుత్వం టెండర్ల నిర్వహణను ఆలస్యం చేసిం ది. గతేడాది కూడా పంపిణీని ఆలస్యం చేయ డంతో చేపల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడిందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో చేపపిల్లల పంపిణీకి ఇద్దరు కాం ట్రాక్టర్లు టెండర్లు వేశారు. ఇద్దరు వేయడంతో టెక్నికల్ బిడ్ ఓపెన్ చేశారు. కానీ ఫైనాన్షియ ల్ బిడ్‌ను తెరిచారు. బేరం మాత్రమే మిగిలిపోయింది. వారం రోజులుగా అధికారులు స్థా నిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్, ఓటర్ల జాబి తా శిక్షణ వంటి పనుల్లో బిజీ కారణంగా అధికారులకు సమయం కేటాయించలేదు. జిల్లాలో 7వేల మంది మత్స్యకారులు జిల్లాలో దాదాపు 7వేల మంది మత్స్యకారులు ఉన్నారు. ముదిరాజ్‌లు అందరు దాదాపు వారి వృత్తిపైనే ఆధారపడి ఉన్నారు. జిల్లాలో 94మత్స్యకార సహకార సం ఘాలు ఉన్నాయి. జిల్లాలో 441 చెరువులు ఉన్నాయి. ఇందులో 40పెద్ద చెరువులు, 375 మీడియం, 26 చిన్న కుంటలు ఉన్నాయి. చెరువులు, కుంటలు, రిజర్వాయర్‌లు జల కలను సంతరించుకోవడంతో మత్స్యకారులు చేపపిల్లలను ఎప్పుడు పంపిణీ చేస్తారని ఎదురు చూస్తున్నారు.

## ఏటీసీ కేంద్రాలలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09,(ప్రజా జ్యోతి):** శాస్త్ర సాంకేతిక విద్యను అందించేందుకు ములుగు రోడ్డు లో ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్(ఏటిసి )లలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.

మిగతా 2లో...

## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**చెన్నారావు పేట అక్టోబర్ 8 ( ప్రజా జ్యోతి):**
నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించగా మండల కాంగ్రెస్ నాయకులు కాంతమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ మాజీ ఎంపిటిసి ధోని కమలమ్మ మండల కార్యదర్శి చేవ్వ వెంకన్న నాయకులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ కుండే కుమార స్వామి మెంతుల రమేష్ నారాయణ రెడ్డి ఎల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రిజర్వేషన్ల రాజకీయం

**గిరిజన తండాలపై కాంగ్రెస్ 'జనరల్' వేటు**

**గిరిజనులను రాజకీయంగా అణగదొక్కే కుట్ర బీఆర్ఎస్ ఆరోపణ**

**గుణపాఠం తప్పదు-బానోతు వినోద్ కుమార్**



**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 9:**
తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సమీకరణాలు,రిజర్వేషన్ల ప్రక్రియపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది.ముఖ్యంగా,గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చిన గిరిజన తండాలలో,అత్యధిక ఎస్టీ జనాభా ఉన్నప్పటికీ జనరల్ సీట్లను కేటాయించడంపైబీఆర్ఎస్నాయకులుఅగ్గిమీదగుగ్గిలమవుతున్నారు.బీఆర్ఎస్ రేగొండ నాయకులు బానోతు వినోద్ కుమార్ ఈ అంశాన్ని తీవ్రంగా ఖండిస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల రాజకీయ ఎదుగుదలకు అడ్డుపడుతోందని,ఇది వారిని అణగదొక్కే కుట్రలో భాగమేనని ఆరోపించారు.వినోద్ కుమార్ మాట్లాడుతూ,గిరిజనుల ఆత్మగౌరవం మరియు రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచాలనే ఉద్దేశంతోనే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి,వారికి రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో గిరిజనులకు రాజకీయ అధికార వికేంద్రీకరణ జరిగింది.కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం 90 శాతం వరకు ఎస్టీ జనాభా కలిగిన తండాలలో సైతం జనరల్ సీట్లను కేటాయించి,గిరిజన నాయకత్వాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోంది అని ఆయన విమర్శించారు.'జనరల్' సీటు కేటాయింపు వెనుక వ్యూహం ఏంటి?ఎక్కువ శాతం గిరిజన జనాభా ఉన్నప్పటికీ,రిజర్వేషన్లలో కోత విధించడం అనేది గిరిజన రిజర్వేషన్ల చరిత్రలో ఒక అన్యాయపూరితమైన చర్యగా బీఆర్ఎస్ వర్గాలు అభివర్ణిస్తున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెనుక రాజకీయ వ్యూహం దాగి ఉందని,గిరిజనుల ఓటు బ్యాంకును చీల్చేందుకే ఈ విధంగా రిజర్వేషన్ల మార్పులు చేస్తున్నారని వినోద్ కుమార్ ఆరోపించారు."గతంలో రిజర్వేషన్లు పెంచి,గిరిజనులను ముందుకు తీసుకెళ్తే,ఇప్పుడు రిజర్వేషన్లు తగ్గించి,వారిని వెనక్కి నెట్టేసే ప్రయత్నం జరుగుతోంది.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఈ అన్యాయాలను గిరిజన సమాజం ఎంతో గౌరవంగా గమనిస్తోంది,"అని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ,బానోతు వినోద్ కుమార్ ఒక హెచ్చరిక జారీ చేశారు."గిరిజనులకి చేసిన ఈ అన్యాయాన్ని,వారి రాజకీయ హక్కులను తొక్కిపెట్టే ఈ ప్రయత్నాన్ని గిరిజనులు ఎన్నటికీ మర్చిపోరు.రాబోయే ఎన్నికల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి గిరిజనులు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు,"అని ఆయన ఉద్ఘాటించారు.ఈ రిజర్వేషన్ల అంశం త్వరలోనే గిరిజన ప్రాంతాల్లో పెద్ద ఉద్యమ రూపం తీసుకునే అవకాశం ఉందని,బీఆర్ఎస్ ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి,గిరిజన హక్కుల పోరాటానికి నాయకత్వం వహిస్తుందని వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆడబిడ్డల బాకీ ఎప్పుడు తీరుస్తారు

**- మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి**



**చెన్నారావుపేట అక్టోబర్ 9 ( ప్రజాజ్యోతి):**
చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి బాకి కార్డులు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి మాట్లాడుతూ.. ఖాదర్ పేట గ్రామంలో ఆడబిడ్డలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామన్నా హామీ మేరకు ప్రభుత్వం మహిళలకు బాకీపడ్డ హామీ కార్డు ఎప్పుడు ఇస్తారని అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని మోసం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు నిరుద్యోగులకు స్కూటీలు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని 22 నెలలుగా తప్పించుకు తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులను రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నో హామీల పైన ప్రజలు నిలదీయానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్లి కుమారస్వామి,పెంతల బుచ్చిరెడ్డి,తోట రమేష్,ఎరుకల రాజు,పెండ్లి రాజు, కూస రాజు, అరిగల రాజు, రాజేష్,ప్రవీణ్,వడ్డే శంకర్,సురేష్,శ్రీకాంత్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీ కేంద్రాలలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09,(ప్రజా జ్యోతి):**
శాస్త్ర సాంకేతిక విద్యను అందించేందుకు ములుగు రోడ్డు లో ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటిసి )లలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. గురువారం ములుగు రోడ్డు లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రాంగణంలో నెలకొల్పిన హనుమకొండ, కాజీపేట, వరంగల్ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు పూర్తయిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఏటీసీలలో కోర్సులకు అనుగుణంగా మిషనరీ, టూల్స్ అన్ని అందుబాటులో ఉండాలని అన్నారు. అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యం చేయకుండా వారం పది రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఏటిసి విద్యార్థులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా వసరులు సమకూర్చాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బి.సీతారాములు, హనుమకొండ ప్రభుత్వ ఐటిఐ/ ఏటీసీ ప్రిన్సిపల్ జి.సక్రు, కాజీపేట ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, వరంగల్ ఇన్చార్జి ఓంకార్, టీజీఐఐసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**-ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు**



**పరకాల, అక్టోబర్ 09,(ప్రజా జ్యోతి):**
పరకాల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా 14 నుండి 17 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలకు మండల స్థాయి కబడ్డీ కోఖో క్రీడల ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యంపీడీఓ మాట్లాడుతూ నేటి కాలమాన పరిస్థితులలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు ఇతర రంగాలలో కూడా రాణించాలని రాష్ట్ర దేశ స్థాయిలో ఉత్తమ క్రీడాకారులకు ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్లు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద ఆంజనేయులు వారి తల్లిదండ్రులు జ్ఞాపకార్థం జిల్లా స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు టీ షర్టులు ఉచితంగా ఇస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ పెడరేషన్ పరకాల మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి బి సాంబయ్య, నోడల్ అధికారి నామాని సాంబయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సురేందర్, మదు బాస్కర్ ,పీడీలు శ్యాం ,రజిత ,వినయ్ ,సుదీర్, రాజు , శ్రీకాంత్ ,సురేష్ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పీఈటీలు పాల్గొన్నారు.



# బుగులోనీ వెంకటేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలకు వేలం పాటలు

**-బుగులోని జాతర లడ్డు,పులిహెూర వేలం ముగింపు**

**-కొబ్బరికాయల వేలం వాయిదా-జాతర ఈవో బిల్లా శ్రీనివాస్**

**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 9:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో వచ్చే నెల 3 నుండి 10 వ తేది వరకు 7 రోజుల పాటు జరిగే శ్రీ బుగులోనీ వెంకటేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలకు వేలం పాటలు గురువారం ప్రారంభించారు. తిరుమలగిరి గ్రామ పంచాయితీ వద్ద దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కవిత ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించినట్లుజాతరఈవో బిల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. వేలంలో లడ్డు,పులిహెూర కు రూ. 20,8,000 లక్షలు వచ్చాయని గతేడాది కన్నా ఈ సారి రూ. 5000 హెచ్చు పాట వచ్చినందున లడ్డు,పులిహెూరవేలంముగిసినట్లు ఈవో అన్నారు. కొబ్బరికాయల వేలానికిగతేడాదికన్నాతక్కువ పాటలు రావడంతో కొబ్బరికాయల వేలం పాటను వాయిదా వేసినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు,జాతర గౌరవ




పర్యవేక్షకులు గంగుల రమణారెడ్డి,మాజీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,జాతర అర్చకులు కుర్మాచలం వెంకటేశ్వర్లు,మాజి ఎంపీటీసీ గంట గోపాల్,నాయకులు కట్ల మధుసూధన్ రెడ్డి,పల్నాటిశ్రీను,ఆకుతోటతిరుపతి,మంతెపురితిరుపతి,రొంటాల రఘుపతి,అశోక్,తదితరుల పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వ మోసం

**- బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** బిసి రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసి డిక్లరేషన్ పేరిట ప్రజలను మోసం చేస్తూ కపటప్రేమతో బిసిలను వంచిస్తుందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఘనంగా హామీ ఇచ్చింది. అయితే ఆ హామీని అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. 50శాతం పరిమితి అడ్డంకి గురించి ముందే తెలుసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు అసాధ్యమైన వాగ్దానం ఇచ్చిందని ఆరోపించారు. రాజ్యాంగ సవరణ చేయకుండానే,లేదా 9వ షెడ్యూల్‌లో చేర్చకుండానే కేవలం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రంపై నెపం నెడుతుండడం డ్రామా మాత్రమేనని వ్యాఖ్యానించారు. బిసి రిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులను రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపడం కేవలం నాటకమని ఆమె అన్నారు. ఈ బిల్లులు సాంకేతికంగా ఆమోదం పొందవని తెలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడిందని ఆరోపణలు వెల్లువెత్తాయి. బిసి సంఘాలు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ,ఈ ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ఇప్పటికైనా బిసిలు అంతా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను, డ్రామాలను అర్థం చేసుకుని తమ హక్కుల కోసం నిజమైన పోరాటం ప్రారంభించాలని నాగజ్యోతి పిలుపునిచ్చారు.

# ఆర్టిఐ దరఖాస్తులను వేగవంతం గా పరిష్కరించినందుకు జిల్లా కి దక్కిన అవార్డు

**-రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ శర్మ చేతులమీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** సమాచార హక్కు చట్టం వారోత్సవాలు గురువారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ డిస్ట్రిక్ట్, బెస్ట్ పిఐఒ, బెస్ట్ డిపార్ట్మెంట్ ఇన్ డిస్పోజల్ ఆఫ్ ఆర్టిఐ కేసెస్ మొదలగు ఏడు విభాగాల్లో పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ క్రమంలో గవర్నర్ విష్ణుదేవ్ శర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అవార్డును అందుకున్నారు. ఆర్టిఐ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పెండింగ్ లేకుండ వ్యవహారిస్తున్నందుకు గాను బెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ గా జనగాం జిల్లా ఎంపిక అయిన సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ అవార్డును తీసుకున్నారు. జనగాం జిల్లాకి వివిధ అంశాల్లో అనేక అవార్డులు వస్తున్నందుకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దిశానిర్దేశంలో వివిధ శాఖల అధికారులుగా పని చేయడం




గర్వంగా ఉందని అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఎప్పటికప్పుడు ఆర్టిఐ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని పౌరులు అడిగిన సమాచారాన్ని గడువు లోపల ఇస్తున్నారా లేదా అని కలెక్టర్ రివ్యూ చేసేవారని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

# అన్నమనేని భారతమ్మ దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి అక్టోబర్ 9 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నమనేని అనిల్ రావు తల్లి అన్నమ్మనేని భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆమె దశదినకర్మలోపాల్గొని ఘనంగా నివాళులు అర్పించి



కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, మండల గ్రామస్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడిలతో లారీ డ్రైవర్ మృతి

**నా భర్త మృతికి భూ తగాదాలే కారణం**

**భీమదేవరపల్లి, అక్టోబర్ 9: ( ప్రజా జ్యోతి ).** భూ తగాదాల కారణంగా మానసిక ఒత్తిడితో నా భర్త కాసరాజ్ కుమారస్వామి మృతి చెందినట్లు మృతుని భార్య సరిత తెలిపారు. గురువారం మృతుని భార్య సరిత విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కొత్తకొండ గ్రామంలో మాకు ఉండబడిన వ్యవసాయ భూమిని మా గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు భూమి మాది అంటూ కోర్టులో కేసులు వేసి నాన ఇబ్బందులకు గురి చేస్తున్నారని మృతుని భార్య తెలిపింది. నా భర్త లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు, మాకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతో గురవుతున్న క్రమంలో నా కుటుంబ పెద్ద దిక్కు అయిన నా భర్త కోల్పోవడం మేము అనాధలమైన పరిస్థితి ఏర్పడింది. వృత్తి పరంగా లారీ డ్రైవర్ పనిచేస్తూ నా భర్త భూ తగాదాలతో పని మానివేయడంతో మా కుటుంబం పూర్తిగా ఆర్థికంగా కృంగిపోయి నా భర్త మరణానికి కారణమైంది అని అన్నారు. మా కుటుంబం పూర్తిగా రోడ్డుమీద పడే స్థితి నెలకొందని తెలిపింది. మా కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేసిన వ్యక్తులపై చర్య తీసుకోవాలని కోరారు. మృతుని కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



# ఎస్ఐ శ్రీదేవి ఆధ్వర్యంలో గంజాయి మొక్క స్వాధీనం

**తరిగొప్పుల అక్టోబర్ 9 ప్రజాజ్యోతి:** మండలం అక్కరాజుపల్లి గ్రామం నమ్మదగిన సమాచారం మేరకు గ్రామానికి వలస వచ్చిన సాకేత్ కమలేష్ (39) తన ఇంటి ఆవరణలో గంజాయి మొక్కను నాటి పెంచుతున్నాడని సమాచారం అందింది. ఈ సమాచారం ఆధారంగా ఎస్ఐ శ్రీదేవి ఆధ్వర్యంలో పోలీసులు సోదా నిర్వహించారు. సోదా సమయంలో సుమారు 30 ఇంచుల పొడవు, 6.5 కిలోల బరువైన గంజాయి మొక్క ఉన్నట్లు గుర్తించారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి గంజాయి మొక్కను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం కమలేష్ పరారీలో ఉండగా, ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# సన్నూర్' గ్రామంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్**

**రాయపర్తి అక్టోబర్ 9 ప్రజా జ్యోతి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సన్నూరు గ్రామంలో గులాబీ జెండా ఎగరవేస్తామని మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ అన్నారు. గురువారంరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఉమ్మడి సన్నూర్ గ్రామంలోబీఆర్ఎస్ గ్రామ పార్టీల ఆధ్వర్యంలో గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఉమ్మడి సన్నూర్ గ్రామం బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గా గూబ యాకమ్మా ఎల్లయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పార్టీ క్లస్టర్ ఇంచార్జి, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి స్థానిక పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నగర సమగ్ర అభివృద్ధికి సీఎం రేవంత్ సంపూర్ణ సహకారం

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- న్యూ డిల్లీలో ఇక్లి సౌత్ ఏసియా, ఎన్ఐయుఏ సంయుక్త ఆధ్వర్యంలో అరైస్ సిటీస్ కార్యక్రమం**

**- నగరం తరపున ప్రాతినిధ్యం వహించిన మేయర్**




**వరంగల్ సిటీ, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. దేశ రాజధాని న్యూ డిల్లీలో ఇక్లి సౌత్ ఏసియా, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఎన్ఐయుఏ) సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు (అక్టోబర్ 8,9) ఏర్పాటు చేసిన ఆరైస్ సిటీస్ కార్యక్రమంలో మేయర్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ పాల్గొన్నారు. ఇక్లీ సౌత్ ఏసియా సంస్థ 20 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో శుభాకాంక్షలు తెలుపుతూ వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది డెలిగేట్స్ (ప్రతినిధులను) ఒక ప్లాట్ ఫాం మీదకు తీసుకు వచ్చి ఒకరి విధానాలను (వ్యూస్) మరొకరు పంచుకునేలా ఏర్పాటు చేసినందుకు ఆ సంస్థ కు అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరంగల్ మహా నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యు జి డి ఏర్పాటుకు ఇప్పటికే రూ. 4170 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. వరంగల్ లో విమానాశ్రయం ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు తీసుకొంటున్నారనిఅన్నారు.ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డిసారధ్యంలో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, హుజురాబాద్ వద్ద రూ.150 కోట్ల వ్యయంతో 25 ఎకరాల స్థలంలో 6 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగినప్లాంట్నునెలకొల్పుటకుచర్యలువేగవంతంగాకొనసాగుతున్నయని అన్నారు. అనేక రకాల క్లైమేట్ చేంజ్ కారకాలను ఛాలెంజ్ గా స్వీకరించి బల్దియా అర్బన్ ఫ్లడింగ్ పైన దృష్టి సారించడం జరిగిందని, వరంగల్ నగరాన్ని విశ్లేషణ చేసి అందుకు తగినట్లుగా అడాప్టివ్ మెజర్స్ ను స్ట్రక్చరల్ మెజర్స్, నాన్ స్ట్రక్చరల్ మెజర్స్ గా విభజించడం జరిగిందని, స్ట్రక్చరల్ మెజర్స్ లో ఇది వరకు డ్రైనేజీ డిజైన్ లు పాత పద్ధతి (కోర్ బుక్) ప్రకారం చేసేవారమని కానీ వర్షపాతం పెరగడం వల్ల అందుకు అనుగుణంగా డిజైన్లను మార్చడం జరుగుతుందని, నాన్ స్ట్రక్చరల్ మెజర్స్ లో భాగంగా మెట్రోలాజికల్ డిపార్ట్మెంట్ వారు అందించే డాటాను ఐసిసిసి కు అనుసంధానం చేసి దీని ద్వారా నగర ప్రజలకు ఎప్పటికపుడు అప్రమత్తత (అలెర్ట్స్) ను ప్రకటిస్తున్నామని, స్ట్రాం వాటర్ మేనేజ్మెంట్ కోసం నగరంలోని కొన్ని ప్రాంతాలలో ఇంకుడు గుంతలు (హార్వెస్టింగ్ పిట్స్)ఏర్పాటు చేశామని, ప్రకృతి సిద్ధమైన పరిష్కారాలను కూడా అవలంబిస్తున్నామని, ఇందు కోసం వెట్ ల్యాండ్స్ స్పాంజ్ పార్కులు ఎఫారేస్ట్రేషన్ అర్బన్ గ్రీన్ స్పేస్ లేక్ రీస్టోరేషన్ అన్ని నాన్ స్ట్రక్చరల్ మెజర్స్ లో చేర్చడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధిగా మున్సిపల్ బడ్జెట్ నుండి 10 శాతం గ్రీన్ బడ్జెట్ కు కేటాయించాలని ఆదేశించడం మేరకు, దీని పాలసీ తయారుచేసి దానికనుగుణంగా బల్దియాలో మొక్కలు నాటి పచ్చదనం పెంచుతున్నాం. జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో రినేబుల్ ఎనర్జీ కింద బయోగ్రఫీ ఏర్పాటు చేశామని, నాలుగు లక్షల టన్నుల బయో మైనింగ్ చేయడం జరుగుతుందని, ఎఫ్ ఎస్ టి పి పాలసీ మన రాష్ట్రంలోల్ నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా పీకల్ ఫ్లడ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్వహించడం జరుగుతుందని, దీని ద్వారా రెవెన్యూ కూడా సేకరిస్తున్నాం. రెన్యువల్ ఎనర్జీ కింద సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటు చేస్తున్నాము. ఇక్లి సౌత్ ఏషియా వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ వంటి అంశాల్లో పూర్తిగా సహకారం అందిస్తున్నారని ఇక్లి వారి సేవలు అనేక ప్రాంతాలకు విస్తరించాయని ఇక్లి వారి సహకారంతో వారిని సంప్రదిస్తూ క్లైమేట్ యాక్షన్ ప్లాన్, బయోడైవర్సిటీ జీరో వేస్ట్ పై ఫ్రేమ్ వర్క్ వంటి అంశాల్లో వారి సహకారాన్ని కోరుతామని తెలిపారు. ఇక్లి, ఎన్ ఐ యు ఏ కలిసి ఆరైస్ కార్యక్రమాన్ని చేపట్టడం అనేది చాలా గొప్ప విషయమని, ఈ కాన్ఫరెన్స్ యొక్క ప్రధానమైన అవుట్ పుట్ ఢిల్లీ డిక్లరేషన్ అని త్వరలో బ్రెజిల్ దేశంలో జరిగే కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్(సిఓపి)-30 లో ఈ అంశాలను ప్రవేశపెట్టి జిడబ్ల్యూఎంసీ తరపున నగరంలో అమలు జరుగుతున్న అంశాలను అభిప్రాయాలను అందజేయడం గర్వంగా ఉందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐయూఏ డైరెక్టర్ కుండు గిజ్, ఇక్లి డైరెక్టర్ ఏమన్ కుమార్, ఇక్లి సౌత్ ఏషియా హెడ్ , బెంగాల్ స్పెషల్ సెక్రటరీ రాజీవ్ సింగ్, వివిద దేశాల, నగరాల నుండి సుమారు 200 మంది మేయర్లు, అధికారులు పాల్గొన్నారు.

# 42 వ డివిజన్ లో ఓటు చోరీ పై సంతకాల సేకరణ

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ ఓటు చోరీ పై దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్నారని దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇందులో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తున్నారని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. గురువారం 42 వడివిజన్ రంగసాయిపేటలోని బొడ్రాయి సెంటర్ వద్ద ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మురళీధర్ రావు ఆదేశం మేరకు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ సూచన మేరకు ఈరోజు 42వ డివిజన్లో ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఓటు చోరీపై ప్రజల నుండి మంచి స్పందన లభిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం, డివిజన్ నాయకులు బొలుగొడ్డు అనిల్, జింక రమేష్, కర్ర కుమార్, మజ్జిగ తిరుమల్, వనం వేణు, శంకేసి అనిల్, ఆవునూరి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, పాలకుర్తి సుమన్, బండ్ల ప్రవీణ్, మునుకుంట్ల చంద్రమౌళి, సయ్యద్ బషీర్, విలాసాగరం సంధ్య, కందగట్ల మమత, చిట్ల హేమలత, కానుకంటి పద్మ, బక్కి కల్పన, బజ్జూరి నిర్మల, వనం లావణ్య, దామెరుపుల రజిత, చిట్ల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ,జడ్పిటిసి స్థానాలకు మొదలైన నామినేషన్ల ప్రక్రియ

**ప్రజా జ్యోతి కొత్తపల్లి గోరి అక్టోబర్ 9:**
ఈరోజు ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలకు నామినేషన్ల పర్వం స్టార్ట్ అయినది అయితే కొత్తపల్లి గోరి మండలంలో ఎంపీటీసీ స్థానాలకు 0 నామినేషన్లు మరియు జడ్పిటిసి స్థానాలకు0 నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని కొత్తపల్లి గోరి మండల ప్రజా పరిషత్ అధికారి తెలియజేయడం జరిగినది

# పేద కుటుంబానికి చేయూత




**వరంగల్ సిటీ, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):**సనాతన హిందూ సేవా సమితి నుండి 117 వ సేవా కార్యక్రమం చేపట్టారు. ఖిలా వరంగల్ మండలం గాడిపల్లి గ్రామానికి చెందిన అమ్మ ఇందుమతి చిన్న వయసులోనే భర్తను కోల్పోయి ఇద్దరు ఆడ పిల్లల చదువులు, పోషణ భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు గురువారం ఇందుమతి కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, ఉపాధ్యక్షుడు అనుమాండ్ల రాజేందర్ పాల్గొన్నారు.

# భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బృంద గీతాలపోటీలు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):**
విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తూ వారిని సంస్కారవంతులుగా తీర్చిదిద్దేందుకు భారత్ వికాస్ పరిషత్ చేస్తున్న కృషి అభినందనీయమని వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి బి. రంగమనాయుడు అన్నారు.



భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ అధ్వర్యంలో గురువారం నగరంలోని వరంగల్ దేశాయిపేట రోడ్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో జాతీయ బృంద గీతాల పోటీలు జరిగినవి. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో నిద్యార్థులు విద్యతో పాటు వివిధ రంగాల్లో పరిణితి సాధించాలన్నారు. బివిపి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డా. సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన బివిపి రాష్ట్ర కార్యదర్శి శివరామ క్రిష్ణ మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ తెలంగాణా వ్యాప్తంగా 23 బ్రాంచీలు, వేయిమంది సభ్యత్వం కల్గి ఉందన్నారు. పేదవిద్యార్థులకు స్కాలర్ షిప్ లు, రక్తహీనతగల విద్యార్థులకు ఎనీమియా పరీక్షలు, అంగవైకల్యం గల వారికి కృత్రిమ అవయవాల పంపిణీ, విద్యార్థులకు క్విజ్ పోటీలు, దేశభక్తి పోటీలు లాంటి సేవా కార్యక్రమాలను తాము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరైన బివిపి రాష్ట్ర బృందగీతాల కన్వీనర్ ఎన్. సదాశివరెడ్డి, బివిపి జిల్లా కో అర్డినేటర్ ప్రో. గుర్రపు దామోదర్, జిల్లా వడుప్సా అధ్యక్షుడు ఆడెపు శ్యామ్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ పోటీల్లో 4 ప్రభుత్వ పాఠశాలలు, 10 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 160 మంది విద్యార్థులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా నితిష్ చంద్ర, డా. కీర్తి సతీష్ కుమార్, ఏ. మోహన్ రావులు వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బివిసి బాధ్యులు కె. సత్యనారాయణ, బి. వెంకట్ రెడ్డి, విసి రామారావు, చంచల్ అగర్వాల్, కమలా మనోహర్, నాగార్జున కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ ఆసుపత్రిలో దేశినిసంపత్ ను పరామర్శించిన

**ఎమ్మెల్యే జీఎస్సార్**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 09ః**గురువారం హైద్రాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలోఅనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్న భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని సంపత్ ని పరామర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు సంపత్ ఆరోగ్య పరిస్థితి గూర్చి డాక్టర్లతో మాట్లాడుతూ వారికి సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. సంపత్ కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని చెప్పారు.



# పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** పొగాకు ఉత్పత్తులను వాడడం ఆరోగ్యానికి హానికరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపారు. గురువారం జాతీయ పొగాకు నియంత్రణపై అవగాహనా సదస్సును నగరంలోని దేశాయిపేటలో గల సికెఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె ధర్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు హాజరై మాట్లాడుతూ జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమ ఉద్దేశ్యము ప్రజలలో పొగాకు ఉత్పత్తుల వలన సంభవించే సమస్యల పైన అవగాహన కల్పించడం అని అన్నారు. ఈ కార్యక్రమం దేశ,రాష్ట్ర, జిల్లా స్థాయిలోనే కాకుండా గ్రామస్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధూమపానము మానివేయడానికి ఇష్టపడని వినియోగదారులకు సరైన సలహాలు ఇవ్వడం ఈ ప్రోగ్రాం ఉద్దేశ్యం అని తెలిపినారు. ధూమపానము తీసుకోవడం వలన వారికి వ్యక్తిగత అనారోగ్య సమస్యలు, వివిధ రకాల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని అన్నారు. అంతేకాకుండా వారు ధూమపానము తీసుకోవడం వలన పక్క వారికి కూడా అపాయము కలుగుతుందని వివరించినారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ తో పనిచేసి ప్రజలలో అవగాహన కల్పించి ధూమపానాన్ని నిరోధించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులపైన, పొగాకు యాడ్స్ పైన, పొగాకు పైన ఉన్న చట్టాలను పాఠశాలల, కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పొగాకు అమ్మకాలు దూరంగా ఉంచాలని సూచిస్తూ విద్యార్థినీ విద్యార్థులు సైనికులుగా పనిచేస్తూ పొగాకును నిరోధించడానికి కృషి




చేయాలని తెలిపినారు. విద్యార్థులు తాత్కాలికమైన ఆనందాల కొరకు పొగాకు ఉత్పత్తులను సిగరెట్ల రూపకంగా పొగ తాగడం వలన వారి మానసిక స్థితి ఇన్ బ్యాలెన్స్ గా తయారై వారు నియంత్రణ కోల్పోయి చదువు, జీవితం పైన ఏకాగ్రత కోల్పోయి సమాజానికి భారంగా తయారవుతారు. కావున స్వీయ నియంత్రణ పాటించి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా జాగ్రత్తలు తీసుకొని తోటి వారిని తీసుకోకుండా తగు జాగ్రత్తలు వివరించాలని తెలిపినారు. కార్యక్రమంలో భాగంగా అందరిచే పొగాకు ఉత్పత్తులను పొగాకు వాడడానికి నిషేధిస్తూ ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు,సికెఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మ రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్ ,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్, సైక్రియాటిస్ట్ డాక్టర్ భరత్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయపాల్ రెడ్డి, ఎన్సిసి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సతీష్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎన్టీపీసీ సూపర్వైజర్స్ సోమేశ్వర్, ప్రకాష్ రెడ్డి,సిసి నాగరాజు, సీఓ కోర్నేలు ,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సిబ్బంది ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు ఆక్షేపనీయం

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాలి**

**నేదునూరి రాజమౌళి, బీసీ హక్కుల రాష్ట్ర సాధన సమితి ఉప ప్రధాన కార్యదర్శి**




**హసన్ పర్తి, అక్టోబర్-09(ప్రజాజ్యోతి):** రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష, ప్రభుత్వ పక్షాలన్నీ ఏకగ్రీవంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేసినప్పటికీ, కొంతమంది నేతలను ప్రోత్సహిస్తూ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ వేయించడం దుర్మార్గమైన చర్య అని బీసీ హక్కుల రాష్ట్ర సాధన సమితి ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి ఆక్షేపించారు.గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శాసనసభ ఆమోదించిన బిల్లును గవర్నర్ పెండింగ్లో ఉంచడం, కోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అవమానమని వ్యాఖ్యానించారు. జి.ఓ. నంబర్ 9 ద్వారా రిజర్వేషన్లు పెంచిన ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాల్సింది పోయి, దొడ్డిదారిన అడ్డుకోవడం ప్రజాహితానికి విరుద్ధమని అన్నారు.56 శాతం బీసీ జనాభాకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో తప్పు లేదని, కోర్టు తీర్పు బ్రహ్మపదార్థం కాదని, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ నిర్ణయాలకే ప్రాధాన్యం ఉండాలని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించడం విచారకరమన్నారు.హైకోర్టు సూచనల మేరకు అన్ని రాజకీయ పార్టీలు 42 శాతం రిజర్వేషన్లకు మద్దతుగా తమ అభిప్రాయాలను స్పష్టంగా తెలియజేయాలని ఆయన కోరారు. బీసీల న్యాయ హక్కుల కోసం ప్రభుత్వం వెనుకాడకుండా న్యాయపోరాటం కొనసాగించాలని రాజమౌళి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల రాష్ట్ర సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు టీ. వెంకటరాములు, జిల్లా అధ్యక్షుడు సదానందం, న్యాయవాది సాయిని నరేందర్, సామాజికవేత్త దొమ్మాటి ప్రవీణ్ కుమార్, గుంటి రాజేందర్, కె. రవి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీలో భారీగా చేరికలు

**నడికూడ అక్టోబర్ 09,(ప్రజా జ్యోతి):** పరకాల నియోజకవర్గం నడికూడ మండల్ వారికోల్ గ్రామం నుండి దొగ్గేలా వంశీ జోగులు ( కొమురయ్య) ఓనెల పాక నరేష్ , రమేష్ , రామంచ మహేందర్ రాజేందర్ లకు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, మాజీ మండల అధ్యక్షులు గోగుల రాజు రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్





యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు సుధీర్, ధనుంజయ్ ,కొడేపాక కుమారస్వామి, రాజేశ్వరరావు, ఎస్ కె పై విద్యాసంస్థల చైర్మన్ కుమార్ యాదవ్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో రెండవ రోజు వరల్డ్ హెరిటేజ్ కాంపెయిన్






**వెంకటాపూర్ అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న యునెస్కో గుర్తింపు పొందిన రామప్పలో జరుగుతున్న వరల్డ్ హెరిటేజ్ కాంపెయిన్ లో రెండవ రోజు గురువారం ఆలయ గార్డెన్ ఆవరణ యోగ గురువు రాంబాబు ఆధ్వర్యంలో వాలంటీర్స్ కు గంటపాటు యోగ నేర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పాండు రంగారావు,ప్రముఖ చరిత్ర కారులు ఈమని శివ నాగిరెడ్డి కన్సర్వేషన్ ఆఫ్ కాకతీయ మాన్యుమెంట్స్ పన,ఎన్ఎస్ సిసి టూరిజం కో ఆర్డినేటర్ మధు వొట్టరీలు హెరిటేజ్ ఇన్ ద హ్యాండ్స్ ఆఫ్ యంగ్, కెపాసిటీ బిల్డింగ్ అండ్ ట్రైనింగ్ పై శిక్షణ ఇచ్చారు. సాయంత్రం రామప్ప దేవాలయం చరిత్ర,శిల్పకళ ప్రత్యేకత కాకతీయుల చరిత్రపై టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్రీధర్ రావు, అసిస్టెంట్ టూరిజం ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్, కాకతీయ హెరిటేజ్ సభ్యులు శ్రీనివాస్,బాబు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం పై అవగాహన

**పిల్లల భద్రత కోసమే పోక్సో చట్టం: సీఐ అబ్బయ్య**

**తరిగొప్పుల అక్టోబర్ 9 ప్రజాజ్యోతి** :మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి విక్రమ్, నర్మేట సీఐ అబ్బయ్య, తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి హాజరయ్యారు.ఈ సదస్సులో



విద్యార్థినులకు 1098, 100, 1930 హెల్ప్లైన్ నంబర్లు, అలాగే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా పోక్సో చట్టం మరియు చైల్డ్ మ్యారేజ్ గురించి కూడా సమగ్రంగా వివరించారు.జడ్జి విక్రమ్ మాట్లాడుతూ పోక్సో చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులపై జరిగే లైంగిక వేధింపులు తీవ్రమైన నేరమని, అలాంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా 1098 చైల్డ్ హెల్ప్లైన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లల భద్రత అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ జానకి దేవి, భవిత సెంటర్ అడ్వకేట్ దయమణి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుధారాణి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునిత, అలాగే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాధాబైనామా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

**-ఆర్డీవో నారాయణ**

**దామెర, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):**సాధాబైనామా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని పరకాల ఆర్డీవో నారాయణ తెలిపారు. గురువారం దామెర తాహసిల్దార్ కార్యాలయం లోసాధాబై



నామర ఖాస్తులనుపరిశీలించారు.ఈ సందర్భంగాఆర్డీవోమాట్లాడుతూ.. పివోలు సాధాబైనామా దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని తెలిపారు. సాదా బైనామాదరఖాస్తుల పరిశీలన పై జీపివో లతో సమావేశమయ్యారు. ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని అన్నారు. దరఖాస్తుల పరిశీలన లో అలసత్వం సహించనని అన్నారు. వీరి వెంట తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మీ దేవి, నాయబ్ తహశీల్దార్ ఖురేషీ గారు, ఆర్ఐ లు సంపత్, భాస్కర్ రెడ్డి, జీపివో లు, సిబ్బంది ఉన్నారు.

# బాలికలకు పౌష్టికాహారం అందించాలి

**సీడీపీవో స్వాతి**

**దామెర, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** బాలికలకు పౌష్టికాహారం అందించాలని సీడీపీవో స్వాతి తెలిపారు. గురువారం మండలంలోని ఊరుగొండ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఐసీడీఎస్ పరకాల ప్రాజెక్ట్ పరిధిలోని ఊరుగొండ సెక్టార్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో స్వాతి మాట్లాడుతూ. గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీవో స్వాతి సూచించారు. గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు తప్పకుండా విటమిన్లతో కూడిన పోషకాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ఆహారపు అలవాట్లు, చిరు ధాన్యాల ప్రయోజనాలపై వివరించారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు.




ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మంజుల, పోషణ్ అబభియాన్ భిక్షపతి, అంగన్వాడీ టీచర్లు విజయ, విజిత, సుజాత, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత సమాజం నిర్మించడమే మన ధ్యేయం

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి : డాక్టర్ కె. మల్లిఖార్జున రావు**



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** పొగాకు రహిత సమాజం నిర్మించడమే మన ధ్యేయమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. మల్లిఖార్జున రావు అన్నారు. గురువారం జనగాం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. మల్లిఖార్జున రావు జనగాం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్) లోని ఎన్సిడి క్లినిక్ ను సందర్శించి, సంబంధిత రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం పొగాకు రహిత యువతా ప్రచారం (టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్) అవగాహన కార్యక్రమం, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ పొగాకు పదార్థాల వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయి కాబట్టి ప్రతి ఒక్కరూ పొగాకు పదార్థాలకు నో చెప్పి ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఈ క్రింది సూచనలను ఇవ్వడం జరిగింది. జిల్లాలో కనీసం 30 ఐఈసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, పొగాకు వినియోగం వల్ల కలిగే హానికారక ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, జిల్లాలో 400 ల పాఠశాలలు/కళాశాలలు మరియు 30 గ్రామాలను పొగాకు రహిత గ్రామాలుగా ప్రకటించాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు తెలిపారు. పొగాకు నియంత్రణ చట్టాల అమలును నిర్ధారించడానికి ప్రతి జిల్లాలో కనీసం16 డ్రైవ్‌లు (ఎన్ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు) నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో కనీసం ఒక శిక్షణ కార్యక్రమం నిర్వహించి, పాఠశాల ఉపాధ్యాయులు, మరియు ఫ్రంట్‌లైన్ వర్కర్లు వంటి వారికి పొగాకు నియంత్రణ చర్యలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి క్లినిక్ వైద్యాధికారి డాక్టర్ కీర్తన, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షిరాం 19వ వర్ధంతి కార్యక్రమం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో బామ్ సెఫ్,డిఎస్4,బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ) వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం 19వ వర్ధంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా అద్యక్షుడు కాడపాక రాజ శేఖర్ వర్మ సభాధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ) రాష్ట్ర నాయకుడు బొడ్డు కిరణ్ హాజరై మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాన్యవర్ కాన్షిరాం పై1 గంట సెమినార్ క్లాస్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు కాకి సంధ్య, మాజీ జిల్లాఇంచార్జి పసులాది ముకేష్,జిల్లా నాయకుడు కలువల నరేష్,అసెంబ్లీ నాయకుడు కోయిల అజయ్ కుమార్,అసెంబ్లీ జనరల్ సెక్రటరీ కాకి వేణు,జిల్లా మహిళా నాయకులు కళ, లక్ష్మీ,సుజాత,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# వోల్వో శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**– జియం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 09:**సింగరేణి ఆధ్వర్యంలో వోల్వో డంప్ ట్రక్కు శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వోల్వో ఆపరేటర్ కోసం పదవ తరగతి ఉత్తీర్ణులై, కనీసం మూడు సంవత్స రాల, అనుభవం కలిగివున్న హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన నిరుద్యోగ యువకులైన సింగరేణి ఉద్యోగుల పిల్లలు, మాజీ ఉద్యోగుల పిల్లలు, పరిసర గ్రామాల ప్రజలు, భూనిర్వాసితుల కోసం ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. దీనికి ముడునెలలకు ఒక బ్యాచ్ కు 60 మంది చొప్పున ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువకులు పదవ తరగతి ఉత్తీర్ణులై 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని పేర్కొన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన సంవత్సరం, మెరిట్ పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ వారికి రూల్ ఆఫ్ రిజర్వేషన్, వయస్సు మినహాయింపు ఉంటుందని తెలిపారు. శిక్షణకు ఎంపికైన వారికి ఎటువంటి స్టైఫండ్ కానీ భృతి కానీ ఇవ్వడం జరగదని స్పష్టం చేశారు. శిక్షణ పూర్తిగా వారి సొంత పూచికత్తు మీదనే ఆధారపడి ఉంటుందని తెలియజేశారు.ఈ దరఖాస్తులను ఈనెల 20వ తేదీ లోపు సంబంధిత భూపాలపల్లిసింగరేణి ఎంవీటీసీ లో అందజేయాలని తెలియజేశారు.

# రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామా

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**పరకాల, అక్టోబర్ 09,(ప్రజా జ్యోతి):**స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ములేకనే 42 శాతం రిజర్వేషన్లు అంటూ బడుగు బలహీన వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసంచేస్తున్నదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మాయ మాటలు చెప్పి గతంలో బిసిలను మోసం చేసి గద్దెనెక్కింది ఈ కాంగ్రెస్. ఇప్పుడు కూడా అదే మోసంతో స్థానిక సంస్థ ఎన్నికల్లో లబ్ధిపొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయి. ఈ నోటిఫికేషన్ వల్ల ఇప్పటికే గ్రామాలలో ఆశావాహులు ఖర్చులపాలయ్యారని వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. 420 హామీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొట్లాడాలి, అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలి. ఢిల్లీ వేదికగా జరగాల్సిన పోరాటాన్ని సీఎం రేవంత్ రెడ్డి గల్లీలో చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను అన్ని వర్గాల ప్రజలు గమనిస్తున్నారని, వారి చేతుల్లో ఈ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అన్నారు.

# పిల్లలను ఆరోగ్యవంతులుగా తయారు చేయాలి

**నాగారం సెక్టార్ సూపర్వైజర్, జె. రాణీ**






**పరకాల, అక్టోబర్ 09,(ప్రజా జ్యోతి):**జాతీయ పోషణ మాసం సందర్భంగా ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ నాగారం సెక్టార్ సూపర్వైజర్, జె. రాణీ ఆధ్వర్యంలో లక్ష్మీపురం గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకి, పాఠశాల విద్యార్థులకు ఆర్.బి.ఎస్.కె డాక్టర్ రవీందర్ బృందం ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పిల్లల్లో పోషణలోపం వల్ల వచ్చే వ్యాధులు,ఇతర ఆరోగ్య సమస్యలను గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమము ఉద్దేశించి సూపర్వైజర్ మాట్లాడుతూ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలతో ఉద్దేశాన్ని మరియు పిల్లలలో పోషణ లోపం లేకుండా సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందాలంటే మనకు స్థానికంగా దొరికే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలతో పిల్లలకు ఇష్టమైన ఆహారం వండి పెట్టాలని జంక్ ఫుడ్ తినకుండా పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఇంట్లో తయారు చేసే అందించాలని తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్, హెల్త్ స్టాఫ్, బోస్ , కవిత, పాఠశాల లక్ష్మీపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ సవిత, స్రవంతి తల్లులు పాల్గొన్నారు.

# 69వ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి క్రీడకారులఎంపిక



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 09:** గణపురం మండలంలోని చెల్పూర్ పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ చెల్పూర్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ ఆధ్వర్యంలో ఎస్ జి ఎఫ్ జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబరాజు సమక్షంలో అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు క్రీడలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా డివైఎస్ఓ చిర్ర రఘు గౌడ్, ప్రెసిడెంట్ సిరంగి రమేష్ పేట టిఎస్ సెక్రటరీ గట్టికొప్పుల సురేష్ జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ జైపాల్ , జోనల్ సెక్రెటరీ విజిత ప్రతాప్, సరిత, వ్యాయామ ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పోక్సో కేసులో ఒకరికి జీవిత ఖైదు

**- ములుగు జిల్లా ఎస్పీ శబరీశ్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** పోక్సో కేసులో ఒకరికి జీవిత ఖైదు విధించినట్లు ములుగు జిల్లా ఎస్పీ శబరీశ్ తెలిపారు. జిల్లా ఎస్పీ శబరీశ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ములుగు జిల్లా ఏటూరు నాగారానికి చెందిన నిందితుడు మంతెన రామయ్యపై నమోదు చేసిన పోక్సో కేసు నేరం నిరూపితమైంది. ఈ మేరకు కోర్టు జీవిత ఖైదు, 20 ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ. 12 వేల జరిమానా విధించిందని తెలిపారు. అదే విధంగా బాధితురాలికి రూ. 10 లక్షల నష్టపరిహారం అందించాలని కోర్టు తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈకేసులో నిందితులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన అప్పటి దర్యాప్తు అధికారి సంకీర్త్ ను, కేసు ట్రయల్ ను సమర్థవంతంగా నడిపించిన జిల్లా అదనపు ఎస్పీ శివం ఉపాధ్యాయను, ఇతర పోలీస్ అధికారులను, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.



## మహిళలకు రక్షణగా నారీ శక్తి బ్లూ కోర్ట్స్



**చొప్పదండి, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):**
నారీ శక్తి లో భాగంగా మహిళల భద్రత కోసం మహిళా బ్లూ కోర్ట్స్ స్పెషల్ పోలీస్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ గౌస్ ఆలాం ఉత్తర్వుల మేరకు ఏర్పాటు చేసినట్లు ఎస్సై నరేష్ రెడ్డి గురువారం తెలిపారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే ఆకతాయిలను అరికట్టేందుకు ఈ టీం పనిచేస్తుందని చెప్పారు. ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే 100 సమాచారం అందించాలన్నారు. ప్రతిరోజు మండల వ్యాప్తంగా బ్లూ కోర్ట్ సిబ్బంది ప్రత్యేకంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు. మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రోడ్లు దెబ్బతినడంతో విద్యార్థులకు ఇబ్బందులు

**చొప్పదండి, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి లోని సైనిక్ స్కూల్ కు సరైన దారి లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాకుంట క్రాస్ రోడ్ సమీపం నుండి సైనిక్ స్కూల్ పోయే దారి పూర్తిగా బురద గుంతలతో అధ్వానంగా తయారయింది. రుక్మాపూర్ నుండి మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యాలయాలకు పోయే రోడ్డు కూడా పూర్తిగా దెబ్బతింది. దీంతో ఈ మార్గంలోనైనా సైనిక్ స్కూల్ పోదామనుకునే విద్యార్థులకు వీలు కావడం లేదు. బురద గుంతలతో బైకులు, గాని వాహనాలు గాని పోయే పరిస్థితి లేదు. ఈ రోడ్డు మరమ్మతుల కోసం నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే కొత్త రోడ్డు వేస్తామని నాయకులు ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చలేదు. దీంతో విద్యార్థులతో పాటు ప్రజలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. చాకుంట క్రాస్ రోడ్ సమీపంలో నుండి సైనిక్ స్కూల్ కు పోయే దారికి రైతులమంతా మట్టి పోయించుకుని వాడుకుంటున్నామని తెలిపారు. అధికారులు కానీ నాయకులు గానీ ఈ రోడ్డుకు తట్టెడు మొరం పోసే ఆలోచన చేయడం లేదని రైతులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు గానీ నాయకులు గానీ ఈ రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

## మంథని జెఎన్టీయూలో జిమ్ నీ ప్రారంభం

**రామగిరి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :**
మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని బాలుర వసతిగృహంలో ఏర్పాటు చేసిన నూతన జిమ్ నీ గురువారం కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్‌కుమార్ లతో కలిసి ప్రారంభించారు. యూనివర్శిటీ నిధులతో ఏర్పాటు చేసిన ఈ జిమ్ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. విద్యార్థుల శారీరక, మానసిక దృఢత కోసం క్రీడా వసతులతో పాటు జిమ్ కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు.

# బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వ మోసం

**- బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
బిసి రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసి డిక్లరేషన్ పేరిట ప్రజలను మోసం చేస్తూ కపటప్రేమతో బిసిలను వంచిస్తుందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఘనంగా హామీ ఇచ్చింది. అయితే ఆ హామీని అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. 50శాతం పరిమితి అడ్డంకి గురించి ముందే తెలుసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు అసాధ్యమైన వాగ్దానం ఇచ్చిందని ఆరోపించారు. రాజ్యాంగ సవరణ చేయకుండానే, లేదా 9వ షెడ్యూల్‌లో చేర్చకుండానే కేవలం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రంపై నెపం నెడుతుండడం డ్రామా మాత్రమేనని వ్యాఖ్యానించారు. బిసి రిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులను రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపడం కేవలం నాటకమని ఆమె అన్నారు. ఈ బిల్లులు సాంకేతికంగా ఆమోదం పొందవని తెలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడిందని ఆరోపణలు వెల్లువెత్తాయి. బిసి సంఘాలు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ, ఈ ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ఇప్పటికైనా బిసిలు అంతా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను, డ్రామాలను అర్థం చేసుకుని తమ హక్కుల కోసం నిజమైన పోరాటం ప్రారంభించాలని నాగజ్యోతి పిలుపునిచ్చారు.

# పారదర్శక పాలన కోసమే సమాచార హక్కు చట్టం

**-అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్**




**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ శాఖలలో పారదర్శకమైన పాలన అందించేందుకే సమాచార హక్కు చట్టం రూపొందించారని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సమాచార హక్కు చట్టం- 2005 అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ఈ నెల 5 నుండి 12వ తేదీ వరకూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ 2005లో అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టంతో పాలనలో పారదర్శకత పెరిగిందన్నారు. జవాబుదారీతనం, పారదర్శకంగా పనిచేసేందుకు సమాచార హక్కు చట్టం దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరే సమాచారాన్ని అందించడంలో పిఐవో, ఏపీవోల బాధ్యత కలిగి ఉంటారని, వారు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరిన సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం-2005లోని అంశాలు, ఆర్టీఐ దరఖాస్తు విధానం, దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తు ఫీజు, దరఖాస్తుదారుకు ఇవ్వాల్సిన సమాచారం, పీఐవో, ఏపీఐవో ల బాధ్యతలు, తదితర అంశాలపై సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ జి. కిషన్ అధికారులు, పీఐవో, ఏపీఐవోలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేస్తామని జిల్లా అధికారులు, పిఐవోలు, ఏపీఐవోలతో అడిషనల్ కలెక్టర్ సమక్షంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, ఏవో సుధాకర్, కరీంనగర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, ఈడిఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ కార్యాలయాల పీవోలు, ఏపీఐవోలు, అధికారులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి కార్మికులకు దక్కని చట్టబద్ధమైన హక్కులు

**-సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**

మంథని ప్రభుత్వ ఆసుపత్రి, మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులు అనేక సంవత్సరాలుగా చట్టబద్ధమైన హక్కులు దక్కక శ్రమ దోపిడీకి గురవుతున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. గురువారం మంథని ప్రజాసంఘాల కార్యాలయంలో మంథని ప్రభుత్వ ఆసుపత్రి, మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న కార్మికుల సమావేశం జరిగింది. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముత్యంరావు ఆసుపత్రి కార్మికులు చాలీచాలని వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికులు తమ సమస్యల పరిష్కారం కొరకు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నాయకుడు మంథని లింగయ్య, సీఐటీయూ



నాయకుడు బావు రవి, ఆసుపత్రి కార్మికులు చంద్రయ్య, శ్రావణ్, అనిల్ ,భరత్, శ్రీకాంత్, రమాదేవి, స్వరూప, లక్ష్మి, పూర్ణిమ రజిత పాల్గొన్నారు.